1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

శుక్రవారం | జూలై 12, 2024 | www.navatelangana.com

దివ్యాంగులకు పెంచిన పింఛన్ ఇవ్వాలి

నవతెలంగాణ-నేరడిగొండ



అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు పెంచిన పెన్షన్‌ను ఇచ్చేలా చూడాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కళ్లెపెల్లి ప్రేమ్‌రాజ్ కోరారు. గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళ, బీడీ కార్మికులు ఆసరా పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలవుతున్న పెంచలేదన్నారు. అసెంబ్లీలో తమ తరపున మాట్లాడాలని ఎమ్మెల్యేని కోరడం జరిగిందన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

సొనాల పాఠశాలలోని నాణెల ప్రదర్శన

నవతెలంగాణ-బోథ్



మండలములోని సొనాల ఉషోదయ పాఠశాలలో 40 దేశాల కరెన్సీ నాణేలు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జార్ కుమార్ బసెట్టి విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయ సందర్భాలలో విడుదల చేసిన మహనీయుల జయంతి, వర్ధంతి నాణేలు నిజాం, బ్రిటిష్, మొగల్, రాగి నాణాలు ప్రదర్శించడం జరిగిందన్నారు. గత చరిత్రను నాణాల ద్వారా భావితరాలకు అందించడమే తన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఇర్ల గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాల మేరకే రైతు భరోసా

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- రాష్ట్ర బడ్జెట్ కంటే ముందే మార్గదర్శకాలు

నవతెలంగాణ-ఉట్నూర్

క్షేత్రస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి, పూర్తిస్థాయి మార్గదర్శకాలతో రైతుభరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో రైతు భరోసా విధివిధానాల ఖరారుపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల నుంచి అభిప్రాయాలను క్యాబినెట్ సబ్ కమిటీ సేకరించింది. క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మెన్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో కీలకమైన రైతు భరోసా పథకాన్ని ప్రజాక్షేత్రంలో రైతుల అభిప్రాయాల మేరకు పకడ్బందీగా అమలు చేసి తీరుతుందని అన్నారు. అన్ని జిల్లాల్లో క్యాబినెట్ సబ్ కమిటీ పర్యటించి, ప్రజా క్షేత్రంలో అభిప్రాయాలు సేకరించి ఈ అసెంబ్లీలో నివేదిక పొందుపరుస్తామని అన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం అందించే



డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్చం ఇస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బట్టీ విక్రమార్క

రైతుభరోసా పేద బడుగు వర్గాలకు న్యాయం చేసేదిగా ఉండాలని విజ్ఞప్తులు వస్తున్నాయని అన్నారు. రైతుభరోసా సాయంపై ఇప్పటివరకు ఎలాంటి పరిమితులు ఖరారు కాలేదని, గ్రామం యూనిట్‌గా తీసుకోవాలని, రైతులు ఎక్కువమంది సూచిస్తున్నారని పేర్కొన్నారు. పోడు రైతులకు సర్కారు సాయంపై చర్చించి నిర్ణ నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, రామారావ్ పటేల్, హరీష్‌రావు, వెడ్మ బొజ్జు పటేల్, పెద్దపల్లి ఎంపీ వంశీ, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

పథకంలో ఆంక్షలు విధించొద్దు..

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి



అన్ని వర్గాల రైతులను ఆదుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు పథకంతో చేరువయ్యారని, ఈ పథకంలో ఆంక్షలు విధించవద్దని కోరారు. ప్రతి రైతుకు అందించేలా చూడాలని కోరారు.


అర్హులకే రైతుభరోసా : తుమ్మల



క్యాబినెట్ సభ కమిటీ సభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజమైన రైతులకే రైతుభరోసా అందించేందుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. అన్ని వర్గాల ఆలోచనల మేరకు అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు రైతుభరోసా అందిస్తామన్నారు.

బడ్జెట్లో 20శాతం నిధులు ఆదిలాబాద్‌కు కేటాయించాలి..


మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు



వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 80 శాతం రైతులు వర్షాధారంపైనే పంటలు సాగు చేసి నష్టపోతున్నారని, ఈ జిల్లాకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముందు వరసలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించి, ఆదుకోవాలని కోరారు.

ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించాలి

ఎమ్మెల్యే పాయల శంకర్



రైతులకు విపత్తు సమయంలో పరిహారం అందించే ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, రైతుల ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. బడా పారిశ్రామికవేత్తలకు, మూడు పంటలు సాగు చేసే పెద్ద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పది ఎకరాలు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు.

నిజమైన రైతులను ఆదుకుంటాం : మంత్రి పొంగులేటి



క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిజమైన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాల్లోనూ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు.

10 ఎకరాల పరిమితి ఉండాలి...

- మెస్రం జంగు, గిరిజన రైతు

వర్షాధారంపైనే తాము పంట సాగు చేస్తున్నామని, ఖర్చులు పోను ఏమీ మిగలడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా సగం వంతు, మిగిలిన సగం ఆర్థిక సాయం, పట్టా రైతులకు అందించాలని అన్నారు. వెనుకబడిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పది ఎకరాల సాగు చేసే రైతులందరికీ తప్పకుండా రైతు భరోసా వర్తింపజేయాలని కోరారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సర్కారు పంటల సాయం నిలుపుదల చేయాలని, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికిరాని బీడు భూములకు కూడా పంటల పెట్టుబడి సాయాన్ని ఆపివేయాలని రైతులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సింగరేణి కార్మికుడు

నవతెలంగాణ-జైపూర్

జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెలిశాల మల్లన్న ఆలయం సమీపంలో గురువారం సాయంత్రం చెన్నూర్ వైపు వెల్తున్న మోటార్ సైకిల్‌ను మంచిర్యాల వైపు ప్రయాణిస్తున్న టాటా ఏసీ ట్రాలీ ఢీకొట్టింది. ఈ ఘటనలో భీమారం మండలం ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన సింగరేణి గని కార్మికుడు సూరం బ్రహ్మారెడ్డి(58) తీవ్రంగా గాయపడ్డాడు. చెన్నూర్ పట్టణంలో నివాసముంటున్న బ్రహ్మారెడ్డి ఉదయం షిఫ్టు విధులకు హాజరై తనకు చెందిన మోటార్ సైకిల్‌పై చెన్నూర్ వైపు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన బ్రహ్మారెడ్డిని మొదట రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యుల సూచనల మేరకు ఆధునిక వైద్యం కోసం కరీంనగర్ పట్టణానికి తరలించినట్లు బంధువులు తెలిపారు. ప్రమాదం జరిగినట్లు అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలాన్ని సందర్శించిన స్థానిక ఎస్ఐ శ్రీధర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎల్లో, రెడ్ కార్డ్ విధానాన్ని రద్దు చేయాలి



నవతెలంగాణ-కాసిపేట

ఎల్లో, రెడ్ కార్డ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ కాసిపేట-2 ఇన్‌క్లైన్ గని పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు గని మేనేజర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సింగరేణి యాజమాన్యం సీఎంఆర్ 17లో ఎక్కడ పొందుపరచని అంశాలను ఎల్లో కార్డు, రెడ్ కార్డ్ విధానం అంటూ సూపర్‌వైజర్లను, కార్మికులను ఒత్తిడికి లోను చేసే విధంగా పర్సనల్ మొబైల్ నెంబర్లకు మెసేజ్‌లు పంపడం జరుగుతుందన్నారు. సింగరేణిలో ఉత్పత్తి సాధించడంలో మొదటి వరుసలో ఉండే సూపర్‌వైజర్లు, కార్మికులను ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి సుభాష్ చంద్రబోస్, జాహిద్, కొండపల్లి నర్సయ్య, రాజ కొమురయ్య, కిషన్, సిరికొండ రాకేష్, వేణుగోపాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

వివాదస్పద భూముల పరిశీలన



నవతెలంగాణ-జైపూర్

భీమారం మండలం ఆరెపల్లి శివారుల్లో సాగు చేసిన దళితుల వ్యవసాయ భూములను కట్ట నాగరాజు అనే వ్యక్తి ధ్వంసం చేయడంతో పాటు ఆయనపై నమోదైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు దర్యాప్తు చేస్తున్నారు. గురువారం మండల కేంద్రానికి వచ్చిన ఏసీపీ వెంకటేశ్వర్లు ఆరెపల్లి శివారులో దళిత కుటుంబాల వారు సాగు చేసిన పత్తి చేలను పరిశీలించారు. భూ వివాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన సంఘటనా స్థలంలో తలెత్తిన సమస్య, గొడవకు గల కారణాలు తదితర విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ మోహన్, స్థానిక ఎస్సై రాములు ఉన్నారు..

డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 18 నుంచి నిర్వహించనున్న డీఎస్సీ పరీక్షలు వాయిదావేయాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా ఉట్నూర్‌కు వచ్చిన మంత్రివర్గ ఉప సంఘం అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షకు సిద్ధమవ్వడానికి విద్యార్థులకు సరిపోయేంత సమయం లేనందున వెంటనే వాయిదా వేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు చెలగాటం ఆడవద్దని విన్నవించారు. మంత్రివర్గం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

16న సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-రెబ్బెన

ఈనెల 16బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవ సమితి ద్వారా మాత రిచా సెంటర్ హైదరాబాద్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పర్సనల్ మేనేజర్ రెడ్డి తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, గోలేటి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్లు, మోకాళ్ళ నొప్పులు, బీపీ, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం, ఆస్తమా, స్త్రీల వ్యాధులు మొదలగు వారికి పరీక్ష నిర్వహించి వాటికి మందులు అందజేస్తారన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సంఘం జిల్లా అధ్యక్షులు గరిపెల్లి కరుణాగౌడ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గరిపెల్లి కరుణాగౌడ్ అన్నారు. సంఘం సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో కీలకమైన పాత్ర పోషించి విశ్రాంతి పొందిన ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూడడం శోచనీయమన్నారు. కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్‌సీ) కింద నగదు రహిత చికిత్సలు జరగేలా చూడాలన్నారు. వృద్ధ పెన్షనర్లు వివిధ రకాల వ్యాధులతో లక్షలాది రూపాయలతో చికిత్స పొంది, ప్రభుత్వం నుండి రీయింబర్స్‌మెంట్ లేక జీవితంపై విరక్తి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల నుండి కమ్యుటేటన్ రికవరీని 15 సంవత్సరాలకు బదులు 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మురళీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.పురుషోత్తం, సంయుక్త కార్యదర్శి తాజొద్దీన్, కోశాధికారి కే.లింగయ్య, కాగజ్‌నగర్ యూనిట్ అధ్యక్షుడు జయదేవ్ అబ్రహం, ఆసిఫాబాద్ యూనిట్ అధ్యక్షుడు కే.రమేష్, కార్యదర్శి బి.మధుసూధన్ గౌడ్ పాల్గొన్నారు.

ఉస్మానియాలో జర్నలిస్ట్‌లపై దాడి అమానుషం



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

డీఎస్సీ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటిలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళన వార్తా కవరేజ్ నిమిత్తం వెళ్లిన జర్నలిస్టులపై పోలీసులు దాడి అమానుషమని జర్నలిస్ట్ సంఘాల నాయకులు అన్నారు. ఈ ఘటనను నిరసిస్తూ కాగజ్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ చౌక్‌లో జర్నలిస్ట్‌లు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. దీనికి కాగజ్‌నగర్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌తో పాటు సీపీఐ(ఎం), ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన వార్తా కవరేజ్ కోసం వెళ్లిన విలేకరులపై పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించి లాఠీచార్జ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి నిర్బంధించడం సరి కాదన్నారు. పోలీస్ స్టేషన్‌లో నిర్బందించిన జీ న్యూస్ రిపోర్టర్ శ్రీచరణ్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టి. సురేందర్ రావు, ప్రధాన కార్యదర్శి తిరుమలచారి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతి రాజశేఖర్, సీపీఐ(ఎం) నియోజకవర్గ ఇన్‌చార్జీ ముంజం ఆనంద్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల రమేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

- ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అంజత్ పాషా

నవతెలంగాణ-కెరమెరి

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ అంజాద్ పాషా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రారంభించే మన మహోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ప్రజల సహకారంతో సమన్వయం చేసుకొని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మారముల గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వర్, ఏపీఓ మల్లయ్య, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



పొన్నారి గ్రామవాసికి డాక్టరేట్

నవతెలంగాణ-తాంసి



మండలంలోని పొన్నారికు చెందిన పారిపెల్లి సాయి కిరణ్‌కు ఉత్తర ప్రదేశ్‌లో గ్లోకల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. అదే యూనివర్సిటీలో జంతు శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బస్సిధర్ సింగ్ పర్యవేక్షణలో టెంపొరల్ చేంజెస్ ఇన్ సాయిల్ మైక్రో బీల్ డైవర్సిటీ ఇన్ పెస్టిసైడ్ ఎక్స్‌పోజుడ్ అగ్రికల్చర్ ఇన్విరాన్మెంట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆ యూనివర్సిటీలో సాయి కిరణ్‌కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. డాక్టరేట్ పొందడంపై ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

సాహితి కిరణం అవార్డుకు ఉదారి నారాయణ కవిత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాకు చెందిన ప్రముఖ కవి డాక్టర్ ఉదారి నారాయణ రచించిన మళ్లీ మనిషిలోకి కవిత సంపుటికి సాహితి కిరణం మాసా పత్రిక వారి ఉత్తమ కవిత సంపుటికి ఎన్నికైనట్లు నిర్వాహకులు పత్రిక సంపాదకులు పొత్తూరి సుబ్బారావు అవార్డు ప్రదాత బాల నాగయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే 2023-24 సంవత్సరానికి జాతీయ స్థాయి ఉత్తమ కవిత సంపూటికీ మళ్లీ మనిషిలోకి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవం ఈనెల 19న హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభలో జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల జిల్లాలోని కవులు రచయితలు నారాయణకు అభినందనలు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

గంజాయి తరలిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ ఫణిధర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం యాపల్‌గూడ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సమాచారం మేరకు అనుమానంగా బైక్‌పై ఆదిలాబాద్ వైపు వస్తున్న బుర్నూర్‌కు పెందూరు లక్ష్మణ్‌ని తనిఖీ చేయగా 800 గ్రాముల గంజాయి లభ్యమైంది. బైక్‌తో పాటు ఫోన్‌ను స్వాధీనం చేసుకోని మావల ఎస్సై విష్ణువర్ధన్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పెందుర్ లక్ష్మణ్‌కు గంజాయి అమ్మిన మెస్రం లింగు ప్రస్తుతం పరారీలో ఉన్నాడన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నార్నూర్

మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు విన్నవించారు. గురువారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో వినతిపత్రం అందించి సమస్యలు తెలియజేశారు. మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలను ప్రభుత్వమే నేరుగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో భగీరథ కార్మికులు మధుకర్, శుభం, రాజ్వేర్, మాచర్ల బుద్దయ్య, రాజు, చావన్ ప్రకాష్, చిలారి సంతోష్, దయానంద్, కృష్ణ ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-నార్నూర్

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని హెల్త్ సూపర్‌వైజర్ రాజమ్మ, చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. గురువారం మండలంలోని జామడ, పూసిగూడ గ్రామాల్లో ఇంటింటా



తిరుగుతూ ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు గర్భిణీ, బాలింతలకు జ్వరం, జలుబు, ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో న్యూట్రిషన్ సంస్థ అధికారులు లక్ష్మీనారాయణ, అశోక్, కైలాష్, నాగు, శశికళ, మోనికా, వైద్య సిబ్బంది చౌహన్ సింధు, ఆశా, రత్న బాయి ఉన్నారు.

నూతన చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

నవతెలంగాణ-లోకేశ్వరం

నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఎస్సై సక్రియ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రాజుర గ్రామంలో గ్రామస్తులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై దిగంబర్, కానిస్టేబుల్ శ్రీనివాస్, రాజు, రాజుర మాజీ సర్పంచ్ ముత్తగౌడ్ పాల్గొన్నారు.



ఖాళీల్లో అవుట్ సోర్సింగ్ కార్మికులను నియమించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మున్సిపల్ బదిలీల ద్వారా ఏర్పడిన ఖాళీలతో పాటు రెగ్యులర్ ఖాళీల్లో అవుట్ సోర్సింగ్ కార్మికులను నియమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కారానికి ఉద్యమించాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ కార్మికులు 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని తెలిపారు. అప్పటి నుంచి వారికి పదోన్నతులు లేవన్నారు. పర్మినెంట్ ఖాళీలలో వీరిని నియమించాలన్నారు. అదే విధంగా కార్మికులకు ప్రతి నెల సబ్బులు, చీపుర్లు, బెల్లం ఇవాల్సి ఉండగా ఇవ్వడం లేదన్నారు. చనిపోయిన కార్మికుని కుటుంబానికి మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలని, 3 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దేవేందర్, గాజేంగుల రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



నవతెలంగాణ-నార్నూర్

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏపీఓ జాదవ్ సురేష్ అన్నారు. గురువారం హరితహారంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం, భీంపూర్ వెళ్లె రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కూలీలతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. వారి వెంట ఈసీ రాథోడ్ సురేందర్, టీఏ కైలాస్, ఎఫ్ఏ సంబాజీ ఉన్నారు.

ఆయకట్టు అభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కడెం

మండలంలోని ధర్మాజీపేట్ గ్రామ ఆయకట్టు అభివృద్ధి కమిటీని గురువారం రైతులు, గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయకట్టు గ్రామ కమిటీ అధ్యక్షులుగా గురిజల రాజన్న, ఉపాధ్యక్షులుగా కొమురయ్య, కోశాధికారిగా గార్గుల లక్ష్మయ్య, సలహాదారులుగా దండుగుల రవి, కార్యవర్గాన్ని గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు నూతన కార్యవర్గ సభ్యులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గ్రామస్తులు లచ్చగౌడ్, రాజన్న, అశోక్, భీమేశ్, రాజన్న పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఎంపీపీకి సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

ఇటీవల పదవీ విరమణ పొందిన గాదిగూడ వైస్ ఎంపీపీకి యోగేష్‌ను గురువారం మార్కెట్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఐదేండ్ల కాలం పాటు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తూ, అనేక రకాల కార్యక్రమాల్లో ముందు ఉండేవారని ఇంకా మున్ముందు మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవా చేయాలనీ కమిటీ సభ్యులు కొనియాడారు.

ప్రమోషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుడి ఉదారత

నవతెలంగాణ-ఖానాపూర్



ప్రమోషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుడు తాను పనిచేసిన పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు అందజేసి ఉదారతను చాటుకున్నాడు. ఖానాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల పాత ఎల్లాపూర్‌లో గత 12 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కిషన్ ఇటీవల జరిగిన టీచర్ల ప్రమోషన్‌లో కడెం మండలంలోని జెడ్పీఎస్ఎస్ లింగాపూర్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. కాగా గురువారం తాను గతంలో పనిచేసిన ప్రాథమిక పాఠశాల పాత ఎల్లాపూర్‌లో చదువుకుంటున్న 36 మంది విద్యార్థులకు తన సొంత డబ్బులతో స్కూల్ బ్యాగ్స్‌ను అందజేశాడు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చాల మంది నిరుపేదలు అని, అందుకే ఈ విద్యార్థులకు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆసూరి రమాదేవి, జాదవ్ నెహ్రూ లు ఉన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఉపాధ్యాయుడి నియామకం

నవతెలంగాణ-సారంగాపూర్

మండలం దుర్గానగర్ తండాలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నిత్యం సుదూర ప్రాంతాల పాఠశాలలకు వెళ్లి చదువుకుంటున్నారన్న విషయం గ్రామస్తులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఆ గ్రామానికి ప్రభుత్వ ఉపాధ్యాయున్ని నియమించారు. తండ వాసులు ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ తండాకు వచ్చిన ఉపాధ్యాయున్ని గురువారం తండవాసులు, బీజేపీ నాయకులు, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు రామ్ శంకర్‌రెడ్డి, సాహెబ్‌రావు, మంతెన చిన్న గంగారెడ్డి, చెన్న రాజేశ్వర్, కోరిపెల్లి రాజేశ్వర్‌రెడ్డి, వెలిశాలి తిరుమల చారి, శివరాం, రూప్ సింగ్, గోకుల్, సంతోష్, అంబాజీ, రామారావ్ నాయక్, బాబు లాల్, రామ్, తండవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్లకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల (బోథ్) డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులలో ఉన్న ఖాళీ సీట్లకు ఎస్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఏ, బీకాం (సీఏ), బీజెడ్‌సీ, ఎంపీసీఎస్, డీఎస్ కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 15 లోపు కళాశాలలో నేరుగా హాజరుకావాలని సూచించారు.

తర్నం బ్రిడ్జిని పరిశీలించిన ఎన్‌హెచ్‌ఏ అధికారులు

నవతెలంగాణ-జైనథ్

ఇటీవల వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డును నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తర్నం బ్రిడ్జ్ అంతరాయం వల్ల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన బ్రిడ్జి ఏర్పాటు చేసే విధంగా కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. సాధ్యమైనంత తొందరగా రాకపోకలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బ్రిడ్జి నిర్మాణ పనులు ఆలస్యమైందని అన్నారు. అదేవిధంగా నూతన బ్రిడ్జి కోసం నిధులు మంజూరయ్యాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన నేషనల్ హైవే అథారిటీ ఆర్ఓ మాట్లాడుతూ ఇటీవల తనను ఎమ్మెల్యే పాయల శంకర్ కలిసి తర్నం బ్రిడ్జి సమస్యను తెలియజేశారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తర్నం బ్రిడ్జి పరిసరాలను పరిశీలించడం



జరిగిందన్నారు. నూతన బ్రిడ్జ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు కొనసాగుతున్నాయని ఇప్పటివరకు నిధులు సైతం మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా బ్రిడ్జి ఏర్పాటుకు రూ.5కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రారంభించి, రవాణా సౌకర్యం ప్రారంభించి, ప్రజల ఇబ్బందులను దూరం చేస్తామని పేర్కొన్నారు.

అభివృద్ధి చెందాలంటే జనాభా నియంత్రణలో ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దేశం, రాష్ట్రం, జిల్లా అభివృద్ధి చెందాలంటే జనాభా నియంత్రణలో ఉండాలని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కార్యక్రమం నిర్వహించారు. ఆశ వర్కర్లతో పాటు పీహెచ్‌సీ ఉద్యోగులకు జనాభా నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జనాభా నియంత్రణకు వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను నిర్వహిస్తున్నామన్నారు. బోథ్, ఉట్నూర్ ఆస్పత్రుల్లో వారానికి రెండు సార్లు ఆపరేషన్లు చేస్తున్నారన్నారు. అదే విధంగా రిమ్స్ కూడా ఆపరేషన్లు చేసేలా ప్రణాళిక చేశామని పేర్కొన్నారు. పీహెచ్‌సీల వారీగా పది మందిని పంపించాలని సూచించారు. ఒకే సారి కాకుండా పదిపది మందితో ఆపరేషన్లను చేయనున్నట్టు పేర్కొన్నారు. జనాభ నియంత్రణకు ప్రతి ఆరోగ్య సిబ్బది బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ సాధన, రిమ్స్ వైద్యులు విజయసారథి, గణాంకాధికారి బ్రహ్మానందరెడ్డి, ఎన్‌హెచ్‌ఎం కార్యక్రమాధికారి అనిల్ కుమార్, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రమేష్ రాథోడ్ అడుగుజాడల్లో నడవాలి

- ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నవతెలంగాణ-ఉట్నూర్

ప్రజలు ప్రతి ఒక్కరూ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ అడుగుజాడల్లో ముందుకు నడవాలని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం ఉట్నూర్ పట్టణంలోని పూలజిబాబా పాఠశాల ఆవరణంలో మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ పెద్దకర్మ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ రమేష్ రాథోడ్ మరణం సమాజానికి కే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకి ఆయన చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరని అన్నారు. అతని ఆశయాలను బీజేపీ నాయకులు పూర్తి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్, పాయల శంకర్, వివేక్, కోనేరు కోనప్ప, మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్, రాథోడ్ బాపురావు, మాజీ జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, అమర్ సింగ్ తిలావత్, మధుకర్ రాథోడ్, రితేష్, రాహుల్, నరేష్, జగన్, నారాయణ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : ప్రజాక్షేత్రంలో జెడ్పీటీసీగా, జెడ్పీ చైర్మెన్‌గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా అనేక సేవలు



అందించి ప్రజాధరణ పొందిన నాయకుడు మాజీ ఎంపీ దివంగత రాథోడ్ రమేష్ అని ఎంపీ గోడం నగేష్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రమేష్ రాథోడ్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి ఎంపీ గోడం నగేష్ రమేష్ రాథోడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ రమేష్ రాథోడ్ ఆకస్మిక మరణం కలచివేసిందన్నారు. అనతి కాలంలో ఆయన ప్రజల మన్నల పొందిన నాయకుడని కొనియాడారు. ఖానాపూర్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లాలో బీజేపీ పార్టీ పటిష్టతకు అనేక కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని అభిమానులు, పార్టీ నాయకులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, అధినాథ్, రమేష్, దినేష్ మటోలియ, అనిత, స్వప్న, భీమ్‌సేన్ రెడ్డి, రఘుపతి, రాకేష్, శ్రీనివాస్ ఉన్నారు.

వైద్య చికిత్సల పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్య చికిత్సలు అందించే పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం నుంచి నిర్వహించిన మౌన ప్రదర్శన కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టిన అనంతరం ఏఓ అరవింద్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తామని, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ప్రతి నెల పెన్షన్ ఇవ్వడం సంతోషమే అన్నారు. కానీ అనేక సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు. ఈహెచ్ఎస్ పథకం సక్రమంగా అమలు కాకపోవడంతో ఆరోగ్య సమస్యలతో బాదపడుతున్నామన్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించి సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పడకంటి కిష్టయ్య, రాజేశ్వర్‌రెడ్డి, జి.నారాయణరెడ్డి, నరేందర్, కట్ట లక్ష్మణచారి, షరీఫ్, అయ్యన్న, గంగారెడ్డి, మధుకర్ పాల్గొన్నారు.

ఫీజు చెల్లించేందుకు గడువు పొడగింపు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పీజీ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగించినట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ప్రతాప్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 12 వరకు గడువు ఉండగా ఈనెల 31 వరకు పొడగించినట్టు పేర్కొన్నారు. అలాగే పరీక్ష తేదీలు కూడా మారినట్టు పేర్కొన్నారు. పీజీ రెండో సంవత్సర పరీక్షలు ఆగస్టు 20 నుంచి ఆగస్టు 25 వరకు, పీజీ మొదటి సంవత్సరం పరీక్షలు సెప్టెంబర్ 20 నుంచి 25 వరకు జరుగుతాయని వెల్లడించారు. పరీక్ష ఫీజు చెల్లించుటకు తమ దగ్గరలోని ఏదేని మీసేవ కేంద్రాల్లో కానీ టీఎస్ ఆన్‌లైన్ సెంటర్ లో కానీ పరీక్ష ఫీజును చెల్లించి రసీదును పొందాలని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు వేరు, అడ్మిషన్ ఫీజు వేరు కానీ కొందరు విద్యార్థులు అడ్మిషన్ ఫీజునే పరీక్ష ఫీజుగా భావిస్తున్నారని, అలా కాకుండా పరీక్ష ఫీజును చెల్లించాలని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా విద్యార్థులు మారిన తేదీలను గమనించాలని సూచించారు.

అసైన్మెంట్ సబ్మిషన్‌కు 31 వరకు అవకాశం..

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పీజీ మొదటి, రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అసైన్మెంట్ సబ్మిషన్ గడువు మరొక్కసారి పొడగించినట్లు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ప్రతాప్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జులై 12 వరకు గడువు ఉండగా జులై 31 వరకు పొడగించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ అసైన్మెంట్లు యూనివర్సిటీ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అసైన్మెంట్లు పూర్తి చేసిన అనంతరం సబ్మిట్ చేయలన్నారు. ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

ఒత్తిడిని జయించి విజయాలు సాధించాలి



నవతెలంగాణ-నేరడిగొండ

ఒత్తిడిని జయించి విజయాలు సాధించాలని సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఈ రెండు సంవత్సరాల కాలం ఎంతో ముఖ్యమైనదని, తమ లక్ష్యాలను నిర్దేశించి ముందుకు సాగాలని సూచించారు. లక్ష్యాలను సాధించే క్రమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతాయని చెడు అలవాట్లు మానుకోవాలని అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని, మానసిక ధృఢత్వం ముఖ్యమైనదని అన్నారు. ఆత్మహత్య అలాంటివి మనసులోకి రానివ్వద్దని అటువంటి ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షబానా, అధ్యాపకుల బృందం, సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-కుభీర్

పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జంగావ్‌లో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జంగావ్ గ్రామానికి చెందిన గంట ముత్తన్న కూతురు జారేడి నాగేశ్వరి(22)ని మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ధర్మబాద్, తాలూకా విలేగాం గ్రామానికి చెందిన లక్ష్మణ్‌తో వివాహం జరిపించారు. గత 6నెలల కింద బార్య భర్తల మధ్య గొడవలతో దూరమయ్యారు. దీంతో నాగేశ్వరి తల్లిగారి ఇంట్లో ఉంటుంది. బుధవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో కుభీర్‌కు వెళ్తున్నానని చెప్పి కుభీర్‌కు వెళ్ళే రోడ్డులో గుర్తు తెలియని పురుగులమందు తాగి పడిపోవడంతో అటు వైపు వెళుతున్న అదే గ్రామస్తుడు సాయినాథ్ వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వారు అక్కడికి చేరుకొని వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రవీందర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి



నవతెలంగాణ-బోథ్

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఆర్జేడీ సత్యనారాయణ అన్నారు. గురువారం సొనాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టారు. అలాగే నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అనంతరం వంటగదిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నర్సయ్య ఉపాధ్యాయులు మధుసూధన్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెయిన్స్‌కి 36 మంది ఎంపిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల విడుదలైన గ్రూప్-1 ప్రిలిమినరీ ఫలితాల్లో ఆదిలాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ నుంచి 36 మంది అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, మెయిన్స్‌కి ఎంపికైనట్లు స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ డాక్టర్ రమేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విజయానికి కారణం అత్యుత్తమ అధ్యాపక బృందం, రాష్ట్ర డైరెక్టర్, జిల్లా కలెక్టర్, జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖాధికారి సునీత ప్రోత్సాహంతో ఈ ఫలితాలు సాధించామని ఆయన పేర్కొన్నారు.

ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటాలి



నవతెలంగాణ-బోథ్

ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పంచాయతీ ఈఓ అంజి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయన చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు. ఇంటి ఆవరణతో పాటు వ్యవసాయ చేనులో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఏపీకి వెళ్లే వారికి ప్రత్యేక బస్ సర్వీసు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విజయవాడ, గుంటూరు, ఒంగోలు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆదిలాబాద్ నుంచి ప్రతిరోజు లహరి ఏసీ సర్వీస్ బస్ నడుపుతున్నట్టు ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి ప్రతిరోజు ఒంగోలుకు లహరి ఏసీ సర్వీస్ మధ్యాహ్నం 15:30కు ఈ బస్సు బయలుదేరుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఒంగోలు నుంచి 16.30కు బయలుదేరుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గుంటూరు, విజయవాడ, ఖమ్మం, వరంగల్ మీదుగా ఆదిలాబాద్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

దివ్యాంగుల బస్‌పాస్ మేళాకు స్పందన

నవతెలంగాణ-బెజ్జూరు



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల రాయితీపై నిర్వహించిన బస్సు పాస్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాధవి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం రాయితీపై బస్సు పాసులను పంపిణీ చేస్తుందని, దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో మండలానికి చెందిన వివిధ గ్రామాల వారు రాయితీపై బస్పాసుల కోసం 20 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రవిశంకర్, ఆర్టీసీ ఏజెంట్ దుర్గం తులసిరామ్ ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని వివిధ వాగుల నుండి ఇసుకను ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా కెరమెరి, జైనూర్‌కు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట పెద్దవాగు నుండి మూడు ట్రాక్టర్ ట్రాలీలలో ఇసుక నింపుకొని వస్తున్న వాటిని జండాగూడ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. తుంపల్లి, చిర్రకుంటకు చెందిన ట్రాక్టర్ల యజమానులు నరేష్, అనిల్, డ్రైవర్లు సంతోష్, కుమార్, రోహిత్‌లపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్సై గంగన్న, పీసీ సంజీవ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనాభా నివారణలో భాగస్వామ్యం కావాలి

- జిల్లా వైద్యాధికారి తుకారాం బట్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జనాభా పెరుగుదలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా వైద్యాధికారి తుకారం బట్ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రోజురోజుకు జనాభా విపరీతంగా పెరిగిపోతుందన్నారు. జనాభా నివారించడంలో ప్రతి ఒక్కరు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. కుటుంబ నియంత్రణలో బాధ్యత వహిద్దాం, తల్లి పిల్లల సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం అనే నినాదాన్ని అందరూ పాటించాలన్నారు. అధిక జనాభా వలన నిరుద్యోగం, దొంగతనాలు, పేదరికం ఇలాంటివి నిరంతరం పెరుగుతాయన్నారు. దేశంలో సంతానోత్పత్తి తగ్గుతున్నప్పటికీ అధికారిక లెక్కల ప్రకారం 2026 నాటికి 165 కోట్ల జనాభాకు పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సుధాకర్ నాయక్, వైద్యులు సిద్ధార్థ, సిబ్బంది ఉత్తం రాథోడ్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని రాస్పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు గురువారం ఉపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వరలక్ష్మి, ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, మంచి ఫలితాలు తీసుకొచ్చారని వారి సేవలను కొనియాడారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఏ పాఠశాలలో అయినా పనిచేసే ఉపాధ్యాయులకు గౌరవం లభిస్తుందని తెలిపారు. పదోన్నతి పొందిన సరస్వతి రావు, అన్నపూర్ణ, వనిత, బదిలీ ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, సునిత, ఝాన్సీలకు సన్మానం చేశారు. నూతనంగా గజ్జిగూడ పాఠశాలకు బదిలీ పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులకు మహిపాల్, కృష్ణవేణి, శిరీష, ఘనంగా స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో మోండయ్య, సుభాకర్, మహిపాల్, కృష్ణవేణి, శిరీషా, జయలక్ష్మి సరస్వతి పాల్గొన్నారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బెజ్జూరు

మండల కేంద్రంలో గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బండి సంజయ్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నేరెళ్ల సంతోష్, తంగేడి పల్లి విలేజ్, బెనికి శ్యాంసుందర్, ఓం ప్రకాష్ ఉన్నారు.

పోరు గ్రామాలకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి



నవతెలంగానణ-కెరమెరి

కుమురం భీం పోరు గ్రామాలకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భీం పోరు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో ఐదేండ్లు బస్సు సౌకర్యం అసిఫాబాద్ నుంచి జోడేఘాట్ వరకు ఉండేదని తెలిపారు. రెండేళ్లుగా బస్సు నడపడం లేదని పేర్కొన్నారు. దీంతో మండల కేంద్రానికి రావాలంటే ప్రయివేటు వాహనాలలో రావాల్సి వస్తుందన్నారు. ఆటోల ద్వారా ఘాట్ రోడ్డులో ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందన్నారు. వేసవిలో ఆటో బోల్తా కొట్టడడంతో పలువురు గిరిజనులు గాయపడ్డారన్నారు. 2019 వరకు రోజుకు రెండు పూటలు బస్సు సౌకర్యం ఉండేందని, కరోనా సమయంలో నిలిపివేసిన బస్సును నేటి వరకూ పున:ప్రారంభించకపోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్టీసీ డీఎం వెంటనే స్పందించి జోడేఘాట్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోరు గ్రామాల యువజన విభాగం అధ్యక్షుడు పెందూర్ రాజేశ్వర్, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు సెద్మకి తుకారాం, ఆత్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.

పల్లె ప్రయాణం..పరేషాన్

- ఏండ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం
- రాకపోకలకు తప్పని కష్టాలు
- ఇబ్బందుల్లో పలు గ్రామాల ప్రజలు



కల్వర్టుపై పడిన గుంతలు



కల్వర్టుపై నుంచి ప్రవహిస్తున్న నీరు

నవతెలంగాణ-కెరమెరి

ఓ వైపు కంకర తేలిన రోడ్లు.. మరో వైపు గుంతల రోడ్లు.. ఇంకో వైపు బురద రోడ్లు.. మండల వ్యాప్తంగా పలు మారుమూల గ్రామాలకు వెళ్లే దారిలో రోడ్ల పరిస్థితి ఇంతే. పల్లె పట్టణం అనే తేడా లేదు. రహదారులన్నీ ప్రమాదకరంగా మారాయి. ఇటీవలే కురిసిన వర్షానికి మరింత అధ్వానంగా తయారయ్యాయి. కొన్నేండ్లుగా ఇదే దుస్థితి నెలకొంది. గతుకుల రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఇవే రోడ్లపై నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు వెళ్తున్నా వాటిని మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. దీంతో పలు మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు కొనసాగించేందుతకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రహదారులు అస్తవ్యస్తం

మండల కేంద్రం నుండి సాంగ్వి గ్రామం మీదుగా మహారాష్ట్ర సరిహద్దులోని బోలాపాటా నారాయణగూడ ఏసాపూర్, గౌరీ, ఇంద్రానగర్‌తో పాటు పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఈ దారిలో సాంగ్వి వద్ద ఓ కల్వర్టు, కెలి(కె) గ్రామ పొలిమేరలో, లెండిగూడ ఘాట్ రోడ్డు వద్ద బీటీ రోడ్డు, కల్వర్టులు అస్తవ్యస్తంగా మారాయి. సాంగ్వి నుండి ఇందపూర్ వెళ్లే మార్గంలో రాంపూర్ గ్రామం వద్ద కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. ఖైరి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భార్య కుమారుడితో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో రాంపూర్ కల్వర్టు వద్ద అదుపు తప్పి ముగ్గురు పడిపోయారు. అదృష్టం బావుండి ఎలాంటి గాయాలు కాలేదు. అదే సమయంలో అటుగా వెళ్తున్న మాజీ ఎంపీపీ పెందూర్ మోతీరాం, ఎంపీటీసీ సకారాం ద్విచక్ర వాహనంపై నుండి పడిపోయిన వారిని లేపి ఖైరికి తరలించారు. ఇలా పలుమార్లు ప్రమాదకర సంఘటనలు జరిగాయి. గ్రామాల్లో బీటీ రోడ్డు మొదలుకొని పలు రోడ్లు గుంతలపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతన్నామని, సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాత్రి ప్రయాణం నరకమే

రాత్రి, అత్యవసరంలోనూ ఈ రోడ్లపై ప్రయాణించడం నరకంగా మారింది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఇతర వాహనాలు కొద్దీ రోజుల్లోనే చెడిపోతున్నాయి. దీంతో ప్రజల బాధలను ఆసరాగా చేసుకున్న ఆటోలు, ఇతర వాహనదారులు అధిక నగదు వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ చేసేదేమిలేక తప్పనిసరి పరిస్థితుల్లో అడిగినంత ఇవ్వక తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కల్వర్టుల వద్ద మరమ్మతులు చేపట్టాలి

పెందూర్ మోతీరాం, మాజీ ఎంపీపీ



ప్రతి ఏడాది కురుస్తున్న వర్షాలకు రోడ్లులపై గుంతలు ఏర్పడుతున్నాయి. గతంలో మరమ్మతుల కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రోజురోజుకు రోడ్ల దుస్థితి దారుణంగా తయారవుతుందన్నారు. వర్షాకాలం కావడంతో రోడ్లు మరింత అధ్వాన్నంగా మారే అవకాశం ఉంది. తక్షణ మరమ్మత్తులకు, అధికారులు చర్యలు చేపట్టాలి.

కల్వర్టుల ప్రదేశంలో చిన్న పాటి వంతెనలు నిర్మించాలి

లలిత, ఖైరి గ్రామం



రాంపూర్ గ్రామాల సమీపంలో ప్రవహిస్తున్న ఒర్రెలపై లో లెవెల్ కల్వర్టులున్నాయి. భారీ వర్షాలకు కల్వర్టుల పై నుంచి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో వరదకు కల్వర్టులపై గుంతలు ఏర్పడి ప్రయాణం కష్టంగా ఉంది. అధికారులు స్పందించి కల్వర్టుల స్థానంలో చిన్న పాటి వంతెనలు నిర్మించాలి.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే



ఆసిఫాబాద్ : ఆర్‌డబ్ల్యూఎస్ డీఈని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథలో డివిజనల్ ఇంజనీర్ ఇర్ఫాన్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బిన్ యాహియా (తారిక్) మాట్లాడుతూ ఇంజనీర్లు సమాజానికి పునాదులు లాంటివారన్నారు. ఇర్ఫాన్ అహ్మద్ మిషన్ భగీరథలో ఎంతో గొప్ప సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డీఈ ఇర్ఫాన్ అహ్మద్ మాట్లాడుతూ తనకు గుర్తింపు ఇచ్చి సన్మానించిన లయన్స్ క్లబ్‌ను మర్చిపోలేనని, ఈ సన్మానం మరింత బాధ్యతను పెంచిందన్నారు. కార్యక్రమంలో జోనల్ చైర్మన్ నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి కాంద్రే విశాల్, సభ్యులు పుల్లూరి శంకర్ పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంజనీర్స్ డేను జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా సీఐ శ్రీనివాస్ పాల్గొని హైదరాబాద్ సంస్థలోని ముఖ్య ఇంజనీర్‌గా సేవలు అందించిన నవాబ్ అలీ, నవాబ్ జంగ్ బహదూర్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ సివిల్ ఇంజనీర్ దుర్గం ప్రతాప్ విద్యార్థులకు పెన్నులు అందించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : తెలంగాణ రాష్ట్రానికి నవాబ్ అలీ నవాజ్ జంగ్ చేసిన సేవలు చిరస్మరణీయమని జీడిచేను ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పుల్లూరి బాలకృష్ణ అన్నారు. గురువారం నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ 147వ జయంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి తెలంగాణ ఇంజనీర్ డేను విద్యార్థులకు వివరించారు. పుల్లూరి బాలకృష్ణ నీటి పారుదల పితామహుడు, తెలంగాణ ఆర్థర్ కాటన్ నవాబ్ జంగ్ బహదూర్ నిర్మించిన నిజాం సాగర్, వైరా, అప్పర్ మానేర్, డిండి, కడెం ప్రాజెక్టుల గురించి పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లావణ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మానస, సభ్యులు పాల్గొన్నారు.



వాంకిడి : సీఐ శ్రీనివాస్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



కాగజ్‌నగర్ రూరల్ : నవాబ్ అలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

పుస్తక పఠనంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలి

- జిల్లా విద్యాధికారి అశోక్



ననననననన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పుస్తక పఠనంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రూమ్ టు రీడ్ సంస్థ సహకారంతో జిల్లాలోని 45 స్కూల్ కాంప్లెక్స్‌ల క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకి రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యలో చదవడం, రాయడం ముఖ్యమైన ప్రాథమిక అంశాలని, తప్పనిసరిగా గ్రంథాలయ పుస్తకాలను ప్రతి పాఠశాలలో వినియోగించేలా కృషి చేయాలన్నారు. పాఠశాల టైం టేబుల్‌లో ఖచ్చితంగా ఒక గ్రంథాలయ పీరియడ్ ఉండాలని, విద్యార్థులతో క్రమం తప్పకుండా వర్క్ బుక్స్ పూర్తి చేయించాలన్నారు. ప్రతి పీరియడ్‌లో విద్యార్థులతో ధారాళంగా చదివించాలని సూచించారు. ఈ సంవత్సరం నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఒకటి, రెండు తరగతులకు డీకోడబుల్ వికాసం పుస్తకాలు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు చేరుకుంటూ నాణ్యమైన విద్యాను అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయబాబు, రూమ్ టూ రీడ్ సంస్థ జిల్లా లీడ్ జెన్నిఫర్ రాణి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ హర్ష, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలే సాయికృష్ణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్‌తో కలిసి కలెక్టరేట్ ముట్టడి నిర్వహించినంతరం అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8214 కోట్ల స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారన్నారు. వీరంతా స్కాలర్‌షిప్ రాక ప్రయివేట్ కళాశాలలు పెడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచడంతో పాటు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి నితీష్, జిల్లా కమిటీ సభ్యుడు ఎల్ములె సాయినాథ్, నాయకులు కొట్రంగి కార్తీక్, భీంరావు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

- 15 రోజులుగా నిలిచిపోయిన సరఫరా
- తాగునికి ఇబ్బందులుపడుతున్న ప్రజలు



నవతెలంగాణ-కెరమెరి

రెండు వారాలుగా మండలంలో మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కారణంగా తెల్లవారుజామునే ప్రజలు చేతి పంపుల వద్దకు బారులు తీరుతున్నారు. బిందెడు నీళ్ల కోసం చేతిపంపుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుంది. వర్షకాలం ప్రారంభం నుండి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కుమురంభీం జలాశయంలోకి మురుగు నీళ్లు (మట్టి నీళ్లు) వచ్చి చేరుతుంది. దీంతో పిల్టర్ బెడ్‌లో యంత్రాలు సక్రమంగా పని చేయక నీళ్లు ఫిల్టర్ కావడం లేదు. మిషన్ భగీరథ తాగు నీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని వివరణ కోరగా మొదటి వర్షాలకు వరద నీటిలో మట్టి వస్తుండడంతో నీళ్లు ఫిల్టర్ కావాని, అందుకు యంత్రాలు సక్రమంగా పని చేయక నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తాం

- కాగజ్‌నగర్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వినోద
- ఆరవ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల దీక్షలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక దీక్షలు ఆపే ప్రసక్తే లేదని అంగన్‌వాడీ టీచర్స్ సంఘం కాగజ్‌నగర్ అధ్యక్షురాలు వినోద అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక దీక్ష గురువారం ఆరవ రోజుకు చేరుకోగా ఆమె దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె ఆరవ రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు, హెల్పర్స్‌కు నష్టం కలిగించే జీఓ నెంబర్ 10ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని, దానిని రద్దు చేసే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.రెండు లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్షలు కల్పించాలన్నారు. ఇతర శాఖలో ఉద్యోగులవలె పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి త్రివేణి, కాగజ్‌నగర్ ప్రాజెక్ట్ కార్యదర్శి వై.అరుణ, రాజ్యలక్ష్మి, కృష్ణవేణి, విజయ కుమారి, శంకరమ్మ, సంధ్య లక్ష్మి, సులోచన పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన బార్ అసోసియేషన్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సిద్దిపేటలో న్యాయవాది రవికుమార్‌పై ఎస్సై ప్రవర్తించిన దౌర్జన్య కాండను నిరసిస్తూ రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపులో భాగంగా ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ ముందస్తు బెయిల్ అంశంపై పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన అడ్వకేటుపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఎస్సైపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవాదుల మీద దాడి చేయడం సరైన విధానం కాదన్నారు. రవికుమార్‌కు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బార్ సీనియర్ న్యాయవాదులు ముక్త సురేష్, బోనగిరి సతీష్ బాబు, నికోడే రవీందర్, విద్యాసాగర్, రామకృష్ణ, వినయ్, రాజ్ కుమార్, గణపతి, సంజీవ్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ సునంద అన్నారు. గురువారం స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో వనమహోత్సవం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సుజాత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విద్యార్థులు డ్రాపవుట్లుగా మిగిలిపోవద్దు'

నవతెలంగాణ-జైపూర్



తరగతి గదుల్లో విద్యా బుద్దులు నేర్చుకోవల్సిన విద్యార్థులు పాఠశాలకు దూరంగా ఉండటానికి అవకాశం ఇవ్వకుండా ఆపరేషన్ ముస్కాన్ కార్యమం ద్వార డ్రాపవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పుతున్నట్లు జైపూర్ అదనపు ఎస్ఐ నాగరాజు తెలిపారు. మండలం పౌనూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠశాలకు దూరంగా ఉంటున్నట్లు గుర్తించి పాఠశాలకు చెందిన 6 విద్యార్థులను గురువారం పాఠశాలకు చేర్పినట్లు తెలిపారు. పౌనూర్ పాఠశాలకు గైర్హాజరవుతున్న ఎరవేణి మైత్రి, చేమంతుల సుమన శ్రీ, గూడూరి శివకుమార్, వడ్లకొండ అభిషేక్, ప్యాగ సాయికృష్ణ, తాళ్లపల్లి అభిలాష్‌లు తరగతి గదులకు దూరంగా ఉండటంతో వారి తల్లితండ్రులను కలిసి విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మత్తులకు నిధులు మంజూరు

- భీమారం ఎంపీడీఓ రాధరాథోడ్



నవతెలంగాణ-జైపూర్

మండల పరిధి అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మత్తులకు నిధులు మంజూరైనట్లు స్థానిక ఎంపీడీఓ రాధరాథోడ్ తెలిపారు. గురువారం ఉదయం భీమారం, భూర్గుపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సంధర్శించి స్థానిక స్థితిగతులు పరిశీలించినట్లు తెలిపారు. రూ.4 లక్షలు ఉమెన్ డెవెలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ద్వార నిధులు మంజూరు కాగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భీమారం మండల కేంద్రంలో గల 1వ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు భూర్గుపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖ ఇంజనీర్ సూచనల మేరకు పనులు నిర్వహించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో గల ఖాళీ స్థలాల్లో న్యూట్రీన్ గార్డెన్స్ ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఏపీఓ, టీఏఎఫ్ఏలతో మొక్కల పంపిణీ తీరును అడిగి తెల్సుకున్నారు. మండల పరిధిలో పంపిణీ చేసిన ప్రతి మొక్క నాటడమే కాకుండా ప్రతి మొక్కను సంరక్షించే విధంగా గ్రామీణుల్లో అవగాహ కల్పించాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డిప్యూటీ సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఓసీలోని సీఆర్ఆర్ కంపెనీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్పీ ఓసీ పీఓ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కాంట్రాక్టు ఉద్యోగి తమ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో ఈ మెడికల్ క్యాంపు ద్వారా తెలుస్తుందని, ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఉద్యోగులకు ఏమైనా జబ్బులు ఉన్నట్లయితే వాటిని నివారించడానికి తగిన మందులు సింగరేణి సంస్థ అందజేస్తుందని, ప్రతి ఒక్క కాంట్రాక్టు ఉద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఉద్యోగులు తమ ఆహార అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. డీజీఎం పర్సనల్ అరవిందరావు మెడికల్ క్యాంపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ ఓసి యాక్టింగ్ మేనేజర్ ఐ శ్రీనివాస్, సీఆర్ఆర్ జీఎం సురేష్, ఆర్కే-8 డిస్పెన్సరీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్‌రెడ్డి, యాక్టింగ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్యాంసుందర్రావు, సంక్షేమ అధికారి బొంగోని శంకర్, ఆర్కే-8 డిస్పెన్సరీ డాక్టర్లు ఎన్.వెంకటేష్, పి మనిషా పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ సమీపంలో సల్పాలవాగు ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పర్యాటకులు, పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని కోరుతూ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అవగాహన కల్పించారు. సల్పాలవాగు అటవి ప్రాంతంలో తిరుగుతూ పర్యాటకులకు ప్లాస్టిక్, మద్యం సీసాలు వినియోగంపై అవగాహన కల్పించారు. ఆటవి ప్రాంతంలో వన్యప్రాణులు పర్యాటకులు తిని పడేసిన ప్లాస్టిక్ ప్లేట్లని తిని జీర్ణ సంబంధ వ్యాధులకు గురువుతాయని, వాటి ప్రాణానికే ప్రమాదం అన్నారు. అలాగే మద్యం సేవించబడిన ఖాళీ సీసాలు పగల కొట్టడం వలన వన్యప్రాణులకు, ప్రకృతిని ఆస్వాదించడానికి వచ్చే పర్యాటకులకు కాళ్ళకు గుచ్చుకోవడం లాంటి ప్రమాదాలు జరుగుతాయని, వర్షాకాలం పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, పర్యాటక ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగం, మద్యం సీసాలు పగలగొట్టడం లాంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఇప్పటికే ప్లాస్టిక్ రహిత సల్పాల వాగు శివారు ప్రాంతం గురించి తగిన ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేయడమైనదని, సల్పల వాగు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

మహిళల భద్రతపై పోలీసుల దృష్టి

నవతెలంగాణ-తాండూర్

మహిళల భద్రతకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తాండూర్ సీఐ కుమారస్వామి తెలిపారు. గురువారం తాండూర్ కస్తూర్బా గురుకులంలో మహిళలు, బాలికల భద్రతపై ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ కిరణ్ కుమార్‌తో కలిసి బాలికలకు భద్రత పట్ల అవగాహన కల్పించారు. విద్యాలయం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను పరిశీలించారు. విద్యాలయంలో సీసీ కెమరాలను అమర్చి వాటి ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా తమ విధులను నిర్వర్తించేందుకు పోలీసు శాఖ వారికి భద్రత కల్పిస్తుందన్నారు. వారి అత్యవసర భద్రత కోసం పోలీసు శాఖ షీ టీంలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. బాలికలు రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కస్తూర్బా బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని సూచించారు. మహిళలు చదువుల్లో ఉన్నతంగా రాణిస్తే సమాజంలో మంచి మార్పులు వస్తాయన్నారు. కస్తూర్బా బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సుమన చైతన్య, పంచాయతీ కార్యదర్శి తపాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల భద్రత.. పోలీసుల బాధ్యత

- మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలి
- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-జైపూర్

మహిళల రక్షణ, భద్రతకు పోలీస్ శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు. భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా పాఠశాల విద్యార్థులతో స్థానిక ఎస్ఐ రాములు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో, షీటీమ్, మహిళ చట్టాలు, భద్రత, ఆత్మహత్యలు, అమ్మాయిలపై వేధింపులు తదితర అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహిచాలంటే చదువులపై శ్రద్ద పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడాలంటే ఇష్టపడి చదువుకోవాలని తెలిపారు. అమ్మాయిలను వేధింపులకు గురి చేసినా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ చేసిన సంధర్భంలో వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. సమస్యలైనా ఇబ్బందులు ఎదురైనా తల్లితండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సెల్‌ఫోన్ వినియోగం ఎక్కువైనందున సోషల్ మీడియాకు అలవాటు పడి సమయాన్ని వృదా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సమయం వృదా చేసుకోకుండా చదువుపై శ్రద్ధ చూపించాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. యుక్త వయస్సు వారు తాత్కాలిక ఆనందాల కోసం ఆకర్షణలు, ప్రలోభాలకు గురై భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని హెచ్చరించారు. చిన్న చిన్న విశయాలకు కుంగిపోకుండా మనోధైర్యంతో ఉండాలని, ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపారు. ఈ సంధర్భంగా కస్తూరిబా పాఠశాల పరిసరాల నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ మోహన్, ఎస్ఐ రాములు, సీడబ్ల్యూ ఆనంద్, సఖీ సెంటర్, భరోసా సెంటర్, షీటీం, ఆపరేషన్ ముస్కాన్ వారు కళాశాల స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణ పరిధిలోని పులిమడుగు గ్రామంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, కాలనిలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్‌లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, ఏవైనా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. గ్రామంలో స్వీయ రక్షణకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, తాళ్ళగురిజాల, బెల్లంపల్లి-1 టౌన్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు స్పెషల్ అర్మడ్ సిబ్బంది, మందమర్రి సర్కిల్ పరిధిలో గల 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థకే ఇవ్వాలి



నవతెలంగాణ-మందమర్రి

బొగ్గు బ్లాక్‌లను వేలం వేయకుండా సింగరేణికే అప్పచెప్పాలని డిమాండ్ చేస్తూ గురువారం మందమర్రి జీఎం కార్యాలయం ముందు 4వ రోజు రిలే నిరాహార దీక్షను ఎస్‌సీ డబ్ల్యూయూ ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రయ్య, కేంద్ర కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచి ఏఐటీయూసీ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ హాజరై దీక్షను ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థని ప్రయివేటు పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులు, రాష్ట్ర ప్రజలపైన ఉందన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రయివేట్ పరం చేయాలనే కుట్ర పన్నుతున్నదని, అదే గనుక జరిగితే ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ పరం ఐతే రాష్ట్ర ప్రజలందరూ రాబోవు రోజుల్లో కూలీలుగా మారి బ్రతకాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్ర కొంగు బంగారం ఐనటువంటి తల్లి లాంటి సింగరేణి సంస్థని నమ్ముకుని ప్రత్యక్షంగా వేలమంది పరోక్షంగా లక్షల మంది సామాన్య ప్రజలు బ్రతుకుతున్నారని తెలిపారు. ఇలాంటి సంస్థకి రావాల్సిన మన బొగ్గు గనులను వేలం పాట ద్వారా ప్రయివేటు వ్యక్తులకు కట్టబెడితే రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి నిరుద్యోగ సమస్య పెరిగే అవకాశం ఉందని, కనుక ఇప్పటికయినా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి విడిచి పెట్టి బొగ్గు బ్లాక్ లని సింగరేణి సంస్థకు అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో మరో సకల జనుల సమ్మెకు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బీమనాధుని సుదర్శన్, రామకృష్ణాపూర్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, బ్రాంచి జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, బ్రాంచి సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, మనోహర్, బ్రాంచి మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి గోపతి సత్యనారాయణ, బ్రాంచి కాంట్రాక్టు సంఘం నాయకులు జెట్టి మల్లయ్య పాల్గొన్నారు.

సర్ఫేస్ మజ్దూర్ పెట్టుకునే వారికి బేసిక్ తగ్గించడం సరికాదు



నవతెలంగాణ-నస్పూర్

సర్ఫేస్ మజ్దూర్ పెట్టుకునే వారికి బేసిక్ తగ్గించడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్ష, కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్ అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల యాజమాన్యం శ్రీరాంపూర్ ఏరియాలో సర్ఫేస్ మజ్దూర్‌కు అప్లికేషన్లు ఆహ్వానిస్తూ బేసిక్ ప్రొటెక్షన్ ఇవ్వమని చెప్పడం సరైనది కాదని దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుడు తన సొంత అవసరాల కోసం సర్ఫేస్ పెట్టుకున్నప్పుడు సర్ఫేస్ మజ్దూర్ ఇవ్వడం లేదని, యాజమాన్యం తన అవసరాలరీత్యా సర్ఫేస్ మజ్దూర్‌కు అప్లికేషన్ పెట్టుకోమని అడుగుతూ బేసిక్ ప్రొటెక్షన్ ఇవ్వమని చెప్తూ సర్క్యులర్ ఇవ్వడం సరియైన విధానం కాదన్నారు. దీని వలన కార్మికులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందని, 2009లో కంపెనీ అవసరాలరీత్యా అండర్ గ్రౌండ్ నుంచి సర్ఫేస్‌కు పెట్టుకున్న కార్మికులకు బేసిక్ ప్రొటెక్షన్ తోపాటు ఇంక్రిమెంట్ ప్రొటెక్షన్ గ్రేడు కూడా రక్షించబడుతుందని సర్క్యులర్ కంపెనీ ఇచ్చిన దానికి విరుద్ధంగా ఇలా కార్మికులను నష్టాల పాలు చేయాలని చూడటం అన్యాయం అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త సర్క్యులర్లను యాజమాన్యం కార్మికులపై రుద్దడం, దీనిని ఇప్పటివరకు గుర్తింపు పత్రం రాకపోయినా అధికారిక సమావేశాలకు గుర్తింపు సంఘం హోదాలో హాజరవుతున్న ఏఐటీయూసీ నాయకులు ఎలా సమర్థిస్తున్నారో కార్మికులకు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, తొడె సుధాకర్ పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందినా ప్రజా సేవలో కొనసాగుతా



నవతెలంగాణ-జైపూర్

ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న ఇందారం గ్రామ పంచాయతి-2వ ఎంపీటీసీ అరికె స్వర్ణ సంతోష్ యాదవులను యాదవ కుటుంబాలు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ప్రతి వర్షాకాలంలో యాదవ కుటుంబాలు జరుపుకునే కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీటీసీ దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులుగా మంచి మెజార్టీతో గెలిపించిన గ్రామస్థుల సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి పాటుపడటం జరిగిందని తెలిపారు. పదవీ కాలం పూర్తి అయినప్పటికీ అదే ఉత్సాహంతో భవిష్యత్తులో గ్రామ పంచాయతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, గ్రామ పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. కార్యక్రమంలో కుల సభ్యులు కొరివి కత్తరసాల, కొరివి రాజన్న, రమేష్, అరికె రాజన్న, సంకటి కత్తరసాల, ఓదెలు, లక్ష్మన్, పయ్యావుల మల్లేష్, రాయలింగు, తిరుపతి, ఓదెలు పాల్గొన్నారు.

కొత్త టెండర్‌లలో పాత మహిళా కార్మికులనే కొనసాగించాలి

నవతెలంగాణ-మందమర్రి

డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు హౌస్ కీపింగ్ మహిళా కార్మికులను కొత్త టెండర్లలో కూడా కొనసాగించాలని ఎస్‌సీకేఎస్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం ఎస్ఓటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌సీకేఎస్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు వారి టెండర్ ముగిసి కొత్త టెండర్ వచ్చినా పాత కార్మికులే కొనసాగుతున్నారన్నారు. ఇదే విధంగా మందమర్రి ఏరియా స్టోర్, వర్క్ షాప్, ఎస్ఎన్‌పీసీ సెక్షన్లలో గత రెండు సంవత్సరాలుగా హౌస్ కీపింగ్ టెండర్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు 2024 జులై 18న టెండర్ ముగిసి, కొత్త టెండర్ ప్రారంభమవుతుందని, కొత్త టెండర్లో కూడా పాత మహిళా కార్మికులనే కొనసాగించాలని సంబంధిత అధికారులను కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి పాత కార్మికులనే తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కానీ కొత్తగా టెండర్ పొందిన కాంట్రాక్టర్ మాత్రం ససేమిరా అంటూ మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. పాత కార్మికులను కాకుండా కొత్త కార్మికులను తీసుకొని దీనిని ఒక దందా లాగా కాంట్రాక్టర్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, పాత కార్మికుల్నే కొనసాగించే విధంగా పద్ధతి మార్చుకోవాలని, లేనియెడల పోరాటానికి సైతం కార్మికులు సిద్ధంగా ఉంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్, ప్రవీణ్, భాగ్యలక్ష్మి రాజేశ్వరి, లావణ్య, సరోజ, స్వప్న, రమ, సుజాత పాల్గొన్నారు.

పదవి విరమణ కాబోతున్న అధికారికి ఘన సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

పదవి విరమణ కాబోతున్న సేఫ్టీ జీఎం(కార్పొరేట్) గురవయ్యను ఆర్కే-6 గనిలో బెల్లంపల్లి ఏరియా సేఫ్టీ జీఎం రఘు కుమార్, ఆర్కె-5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా సేఫ్టీ జీఎం శ్రీధర్, గని మేనేజర్ తిరుపతి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా గని మేనేజర్ మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అందించిన సేవలు అభినందనీయమని, కార్మికుల సేఫ్టీ కొరకు అనేక చర్యలు తీసుకోవడంలో చొరవచూపారని కొనియాడారు. గనిలోని అన్ని విభాగాల వారు, ఐఎన్‌టీయూసీ నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. సేఫ్టీ జీఎం(కార్పొరేట్) గురువయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏబీసీడీ సేఫ్టీ కల్చర్ గుర్తుంచుకోవాలని అన్నారు. రక్షణ పై ప్రత్యేక ద్రష్టి సారించి ఉత్పత్తిని సాధించాలని అన్నారు. రక్షణ అనేది తమ ఇంటి నుండే మొదలవ్వాలని శిరాస్త్రాణం దరించి విధులకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి కాదాసి శ్రీనివాస్, సంక్షేమాధికారి కె.సునిల్ కుమార్, వెంటీలెషన్ ఆఫీసర్ రాం నర్సయ్య, డిప్యూటి మేనేజర్ మర్రి కొమురయ్య, పిట్ ఇంజనీర్ అందె శ్యాం, ఇంజనీర్ ఆర్ మహేష్, సీనియర్ అండర్ మేనేజర్ ఎం రంజిత్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మందమర్రి

ఒప్పంద కార్మికులు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సింగరేణి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారుల మధ్య జరిగిన అవగాహణ ఒప్పందంలో ప్రమాద భీమాపై చర్చించారు. ఈ సందర్భంగా సింగరేణి, హెచ్‌డీఎఫ్‌సీ అవగాహణ ఒప్పందంలో కార్మికుల ప్రయోజనాన్ని ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి కార్మికులకు వివరించారు. బ్యాంకు ఖాతా కలిగివున్న కార్మికులకు ప్రమాదంలో మృతి చెందితే రూ.20 లక్షల ప్రమాద భీమా అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా డెబిట్ కార్డు నెలలో ఒక సారి ఉపయోగించినా రూ.10 లక్షల అదనపు భీమా ప్రయోజనం పొందడానికి వీలవుతుందని పేర్కొన్నారు. కార్మికుడు ప్రమాదంలో మృతి చెందిన సంధర్భంలో కుటుంబంలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎవరైనా ఉండి చదువుకున్నట్లయితే వారికి రూ.4 లక్షల ఆర్థిక సహాయం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందిస్తుందని తెలిపారు. ప్రమాదంలో అంగవైకల్యం పొందిన సంధర్భంలో రూ.20 లక్షల భీమా సదుపాయం అందుతుందని కార్మికుడు అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నప్పుడు రోజుకు రూ.1000 చొప్పున 15 రోజుల పాటు ఆర్థిక పాయం, ఏడాదిలో గరిష్టంగా రూ.15 వేల ఆర్థిక సాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పీఓ విశ్రాంత్, డీవైపీఎం ఆసిఫ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | జులై 12, 2024 | www.navatelangana.com

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ డీసీసీ ఓబీసీ చైర్మన్ దాసరి వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ సంక్షేమ భవనంలో గల కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టడంపై పట్ల శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం ఓబీసీలకు సముచిత న్యాయం చేసేలా కృషి చేయాలని కోరారు.

గిరిజనుల అభివృద్ధికి సహకరిస్తా

నవతెలంగాణ-జన్నారం



గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి సహకరిస్తానని రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని తెలంగాణతల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన కార్పొరేషన్ ద్వారా గిరిజనులను అభివృద్ధి చేస్తామన్నారు.

పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తే ఊరుకోం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

న్యాయవాదుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్ హెచ్చరించారు. గురువారం సిద్దిపేట పోలీసుల వైఖరి పట్ల బార్ అసోసియేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ సిద్దిపేటకు చెందిన అడ్వకేట్ రవికుమార్ కూచికత్తు పత్రాలను సమర్పించేందుకు బుధవారం అక్కడి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా పోలీసులు ఆయనతో దురుసుగా ప్రవర్తించి తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. నిరసనలో ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్, న్యాయవాదులు నాగేశ్వర్, కాప్లె రవీందర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

పట్టణ సమస్యలకు సత్వర పరిష్కారం

- మున్సిపల్ కమిషనర్ భుజంగరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పట్టణంలోని సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ కమిషనర్ భుజంగరావు అన్నారు. గురువారం పట్టణంలోని పోచమ్మ గుడి, పైకాజినగర్‌లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు డ్రైనేజీని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ పట్టణంలోని సమస్యల సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ కూడా నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సందీప్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాన కలిగిఉండాలి



నవతెలంగాణ-వాంకిడి

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సాగర్ అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ జాగృతి కళాబృందం కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై సాగర్ బాల్యవివాహాలు, కుటుంబ నియంత్రణ చర్యలు, చదువు, దాని ప్రాముఖ్యత యువత చెడు అలవాట్లు, మహిళల భద్రత మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇప్పటి నుండే మంచి అలవాట్లు నేర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, పోలీస్ కళాబృందం సభ్యులు రోహిత్, రామచందర్, వెంకటేష్, చంద్రశేఖర్, రజిత విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని బంగారిగూడలో తెలంగాణ మోడల్ స్కూల్‌లో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ అధికంగా వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ న్యాయవాది గంగారం, డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయవాది అర్గుల అశోక్, ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి ఉన్నారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ విషయమై గురువారం సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌ను హైదరాబాద్‌లో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అందిస్తున్న పెన్షన్ ప్రతినెల మొదటి వారంలో అందజేయాలని కోరారు. జిల్లాలో సదరంలో తిరస్కరణకు గురైన వారి పేర్లను మళ్లీ రీ అసెస్మెంట్ చేయాలని విన్నవించారు. అలాగే డీఆర్డీఏలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. సెర్ప్ సీఈఓను కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు బావునే నాగేష్, ప్రధాన కార్యదర్శి ఉగ్గినన్నయ్య, పట్టణ అధ్యక్షుడు దూపే శంకర్ ఉన్నారు.



త్వరితగతిన విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి

- ఎస్టీపీపీ యూనిట్-2 ఓవర్ హాలింగ్ పనులు పరిశీలించిన డైరెక్టర్

నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ యూనిట్-2 ద్వార విద్యుత్ ఉత్పత్తిని వీలైనంత తొందరగా ప్రారంభించాలని సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ రావు సూచించారు. గురువారం సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను సంధర్శించిన ఆయన యూనిట్-2 క్యాపిటల్ ఓవర్ హాలింగ్‌లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. బాయిలర్, టర్బైన్ ఇతర విభాగాలలో నిర్వహిస్తున్న పనులు పటిష్టంగా సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఓవర్ హాలింగ్ పనుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల కృషిని అభినందిస్తూ పనుల నిర్వాహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే తరహాలో క్యాపిటల్ ఓవర్ హాలింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సత్యనారాయణ రావుతో పాటు ఎస్టీపీపీ చీఫ్ ఆఫ్ (ఓఅండ్ఎం) ఈడీ జే ఎస్ సింగ్, జీఎం(ఈఅండ్ఎం) కే శ్రీనివాసులు, ఎస్‌ఓటూ డైరెక్టర్ కేవీ రావు, చీఫ్ ఆఫ్ పవర్ ప్రాజెక్టు డివిజన్ విశ్వనాథ రాజు, డీజీఎం ఆపరేషన్స్ వేణుగోపాల్, డీజీఎం(టీఎండీ) పంతుల నాయక్, బాయిలర్ ఇన్‌చార్జి సముద్రాల శ్రీనివాస్, ఎస్‌ఓటూ ఈడీ ప్రభాకర్ పాల్గొన్నారు.



ఎస్టీపీపీని సందర్శించిన డైరెక్టర్ సత్యనారాయణ రావు



అధికారులతో సమావేశమైన డైరెక్టర్ సత్యనారాయణ రావు

బ్యాంకుల వద్ద పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-తాండూర్

తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్యాంకుల వద్ద గురువారం ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. బ్యాంకు సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. వెంటిలేటర్లను లాకర్ల భద్రతను పర్యవేక్షించారు. బ్యాంకు అధికారులకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పనిచేసే అలారం పనితీరును పర్యవేక్షించారు. ఏటీఎంల వద్ద బ్యాంకుల వద్ద దొంగతనాలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేసినట్టు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. బ్యాంకు సంబంధించిన లావాదేవీల విషయంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే డయాల్ 100 కాని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలపారు. ఈ తనిఖీల్లో తాండూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : పట్టణంలోని బ్యాంకులు, ఏటీఎంలను స్థానిక ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం తనిఖీలు చేశారు. యూనియన్ బ్యాంక్, దక్కన్ గ్రామీణ బ్యాంక్ ఎస్ బిఐ బ్యాంకుల, ఎటీమ్‌ల వద్ద అమాయక బాధితుల నుండి డబ్బు దొంగతనాలు, మోసాలకు పాల్పడకుండా, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బ్యాంకు ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్నటువంటి వ్యక్తులను తనిఖీ చేశారు.

నస్పూర్ : సిసి నస్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఎస్ఐ సుగుణాకర్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్కడక్కడ బ్యాంకులు, ఏటీఎంల వద్ద అమాయక ప్రజలను మోసం చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పదంగా ఉన్నటువంటి వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతున్నారు. బ్యాంక్‌ల వద్ద భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అత్యవసర పరిస్థితుల్లో పనిచేసే అలారం సిస్టం పనితీరు ను పరిశీలించారు.



తాండూర్



రామకృష్ణాపూర్



నస్పూర్

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత



నవతెలంగాణ-జైపూర్

మొక్కలు పెంచడం వాటిని సంరక్షించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్‌నగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం పెగడపల్లి సెక్షన్ అటవీ ప్రాంతంలో గల నీలగిరి ప్లాంటేషన్‌లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కుందారం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి అటవీ ప్రాంతంలో మొక్కలు నాటిన ఆమె మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. భవిష్యత్తులో మానవులతో పాటు ఇతర జంతు జీవరాసుల మనుగడ చెట్లపై ఆధారపడివుందని తెలిపారు. కాగితం తయారికి ప్రధాన ముడి సరుకుగా కలప అవసరమవుతుండగా నీలగిరి చెట్ల ద్వార మంచి ఆక్సిజన్ లభ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, బెల్లంపల్లి ప్లాంటేషన్ మేనేజర్ సునిత, కుందారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రాజమొగిలి, ఫీల్డ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, తిరుపతి, శంకర్, లచ్చన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

జూనియర్ ఈపీ ఆపరేటర్ల బదిలీలను ఆపాలి

- ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా ఖైర్‌గూడ నుండి జూనియర్ ఏపీ ఆపరేటర్లను మణుగూరుకు డిప్యూటేషన్‌పై పంపించడాన్ని వెంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి అన్నారు. గురువారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ డి.రవి ప్రసాద్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరగూడ ఓసీపీలో ఈపీ ఆపరేటర్లు తక్కువగా ఉన్నారని, ఇప్పటికి ఇప్పుడే బదిలీ చేస్తే కార్మికులు, వారి పిల్లలు ఇబ్బందులకు గురవుతారన్నారు. ఆపరేటర్ల పిల్లలు చదువుల రీత్యా తల్లిదండ్రుల వైద్యం ఆరోగ్యరీత్యా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. వారి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని బదిలీలు నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో గోలేటి బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మారం శ్రీనివాస్, పుట్ట అంజన్న, రారాజు గణేష్, సురేష్, మొగిలి శ్రావణ్, తిరుపతి పాల్గొన్నారు.



మీ సేవ కేంద్రాలను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలి

- ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు భరత్ భూషణ్



నవతెలంగాణ-కెరమెరి

రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి పథకంలో భాగంగా మంజూరు చేయనున్న మీసేవ కేంద్రాలను ఎస్సీ, ఎస్టీ మహిళలకే కేటాయించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భరత్ భూషణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ప్రకటన చేస్తున్న సమయంలో ఎస్సీ, ఎస్టీలకే ప్రాధాన్యత కల్పించాలని చెప్పడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటన చేసినట్టుగా జిల్లాలో మంజూరైన మీ సేవ కేంద్రాలను స్థానికంగా మహిళ సంఘంలో సభ్యులుగా ఉన్న మహిళలనే ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొలాం సంఘం జిల్లా అధ్యక్షుడు సిడాం రాజు, ఆత్రం మాదోరావు, ఆత్రం సాగర్ పాల్గొన్నారు.

రాజన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ గ్రామానికి చెందిన సామల రాజన్న కుటుంబాన్ని ఉమ్మడి అదిలాబాద్ ఎమ్మెల్సీ దండ విఠల్ గురువారం పరామర్శించారు. ముఖ్య అనుచరుడు బెజ్జూర్ గ్రామానికి చెందిన సామల రాజన్న మాతృమూర్తి సామల లక్ష్మి గురువారం తెల్లవారుజామున మరణించడంతో కుటుంబాన్ని పరంమర్శించి ఓదార్చారు. ఆమె అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఎస్జీటీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-కాసిపేట

ఎస్జీటీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్జీటీల సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో స్కూల్ ఆఫ్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ నరసింహ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ జాయినింగ్, లెఫ్ట్ ఓవర్ పోస్టుల అన్యాయానికి గురవుతున్నామన్నారు. ప్రమోషన్లకు ఆర్థిక శాఖ అనుమతి తీసుకున్న పోస్టులు ఇంచుమించు 6000 కాగా 4100 మందికి పైగా ప్రమోషన్లు పొందితే దాదాపు 1800కు పైగా పోస్టులు మిగిలిపోయాయని, నోటిఫైడైన ఈ పోస్టుల్ని తదనంతరమే భర్తీ చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదన్నారు. ప్రమోషన్లు 2015లో ఇస్తే మళ్లీ దశాబ్దకాలానికి కనపడ్డాయని, ఇప్పుడైనా తమకు ఛాన్స్ దక్కుతుందని చాలామంది ఎదురు చూశామని, కాని ఇప్పుడూ నోటిఫైడైన పోస్టుల్లోనూ ప్రమోషన్లు దక్కలేదని వాపోయారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బేలా మండలం సిర్సన్న ఉన్నత పాఠశాలలో ఉద్యోగోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు గురువారం సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అజయ్, ధర్మదాస్, రమా, రేణుక విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ విద్యా ప్రమాణాలుపెంపొందించేందుకు వారు చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వనమాల, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ దీపక్ గౌడ్, మాజీ సర్పంచ్ భూమన్న, మాజీ ఎంపీటీసీ నగేష్ రెడ్డి, వీడీసీ చైర్మన్ కె. కృష్ణారెడ్డి, వీడీసీ సభ్యులు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.